ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug&Sept-2026)

# ప్రాచీన తెలుగు సాహిత్యంలో-ధార్మికత

డా. పి. విజయకుమార్
అసోసియేట్ ప్రొఫెసర్,తెలుగు విభాగం,యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాదు.

Article Received: 03/06/2026
Article Accepted: 10/07/2026
Published Online: 12/07/2026
DOI:10.53414/Sahithyatharangini.2026.316

**సారాంశం**

ప్రాచీన తెలుగు సాహిత్యంలో ధార్మికత, నైతిక విలువలు, కుటుంబ వ్యవస్థ, సామాజిక ఆదర్శాల నిర్మాణంలో మహిళ పాత్ర అత్యంత విశిష్టమైనదిగా ప్రతిఫలించింది. వేదాలు, ఇతిహాసాలు, పురాణాలు, తెలుగు మహాకావ్యాలు స్త్రీని శక్తి, మాతృత్వం, త్యాగం, పతివ్రత్యం, ధర్మనిర్వహణకు ప్రతీకగా చిత్రించాయి. ఈ వ్యాసంలో మహాభారతం, రామాయణం, ప్రాచీన తెలుగు సాహిత్య సంప్రదాయాలలోని హిడింబి, అరుంధతి, సీత, పోతాంబ, చానమ్మ వంటి మహిళా పాత్రల ద్వారా వారి ధార్మిక చైతన్యం, కుటుంబ పరిరక్షణ, సమాజ నిర్మాణంలో వారి విశిష్ట స్థానాన్ని విశ్లేషించారు. మహిళ కేవలం కుటుంబ పరిమితుల్లోనే కాకుండా ధర్మాన్ని పరిరక్షించే శక్తిగా, సమాజానికి మార్గదర్శిగా, సృష్టికి ఆధారమైన శక్తిస్వరూపిణిగా ప్రాచీన సాహిత్యం ప్రతిపాదించిన తీరును ఈ పరిశోధన వివరిస్తుంది. స్త్రీ గౌరవం, ధార్మిక విలువలు, నైతిక జీవన విధానం పరస్పర సంబంధాన్ని ఈ వ్యాసం స్పష్టం చేస్తూ, సమకాలీన సమాజానికి కూడా ఈ ఆదర్శాలు ఎంత ప్రాసంగికమో తెలియజేస్తుంది.

**కీలక పదాలు:**ప్రాచీన తెలుగు సాహిత్యం ,ధార్మికత ,మహిళా పాత్రలు,పతివ్రత్య ధర్మం ,స్త్రీ శక్తి

మహిలో మహిమాన్వితమైనది మహిళ. 'స్త్రీ' అన్నది కేవలం ఏకాక్షర పదమే అయినా సత్త్వ, తమో, రజో గుణాల సమాహారరూపం స్త్రీ."ప్రపంచ చరిత్ర పురుడు పోసుకొనేది ఆమె గర్భంలోనే; సమాజానికి మార్గదర్శకులు పెరిగేది ఆమె పొత్తిళ్లలోనే; సాంకేతికతకు పరుగులు నేర్పే శాస్త్రవేత్తలు నడకలు నేర్చేది ఆమె చేతుల్లోనే; దేశాలను నడిపించే నాయకులు, ఎదిగేది ఆమె కంటి చలువలోనే; మన జీవితం ఆమె ఆశీర్వాదమే; మన సంతోషం ఆమె ఆత్మీయతే; మన భవిష్యత్తు ఆమె అనుబంధమే; మన సంపద ఆమె ప్రేమే; కార్మికుల

నుంచి కర్షకుల దాకా, సైనికుల నుంచి నిపుణుల దాకా, నీ నుంచి నాదాకా, అంతా ఆమె పేగు తెంచుకుని పుట్టిన బిడ్డలమే; ఎంత చేసినా ఆమె రుణం తీర్చుకోలేని మనుషులమే.

"వేదమూలం ఇదం బ్రహ్మం, భార్యామూలం ఇదం గృహం, కృషి మూలం ఇదం ధాన్యం, ధన మూలం ఇదం జగత్" బ్రహ్మ సృష్టిలో అద్భుతమైన శక్తిస్వరూపిణి మహిళ.హరిశ్చంద్రుడు తన భార్య చంద్రమతితో "నీవే కదా నాకు నిఖిలేప్సితంబుల కవగతంబు లొనర్చు కల్పతరువు / నీవే కదా నాకు నిత్యసత్య యశంబు దరిజేర్చుచుండెడు ధైర్యలక్ష్మీ / నీవే కదా ఘోర దావానలము నుండి మమ్ము రక్షించిన మానవతివి / నీవే కదా మౌని ఋణబాధ తొలగించి పరువునిల్పిన యట్టి భవ్యమతివి/నీవేనా నిదానంబు, నీవెకాదె నాకులవిభూషణంబగు నలిననయన/అమరునె నాకు వేయిజన్మలకునైనా నిన్నువంటి సతీమతి నెలతమిన్న" అని అంటాడు. భర్తకు నిజంగా వెన్నంటి ఉండి ధైర్యాన్నిచ్చే శక్తిస్వరూపిణి మహిళ. కరుణతో లాలించినా, కర్తవ్యదీక్షతో పాలించినా, తల్లిగా దీవించినా, ధర్మపత్నిగా నడిపించినా ఆమెకు ఆమె సాటి. విశ్వమంతా వ్యాపించి, నిర్వహించే పరమచైతన్యాన్ని స్త్రీ శక్తిగా, జగదాంబగా కొలుచుకునే సంప్రదాయం మనది. అడుగడుగునా ఆమెకు నీరాజనాలు పట్టే సంస్కృతి మనది. ఆమె ఆత్మవిశ్వాసానికి ఓటమి ఓడిపోవాల్సిందే... కష్టాలు తలవంచాల్సిందే, సమస్యలు సమసిపోవాల్సిందే; అమృతం పంచే అమ్మగా, ఆనందానిచ్చే అర్ధాంగిగా, అనురాగం పంచే చెల్లిగా, అనుబంధమై నిలిచే కూతురుగా, పాలించే రాణిగా, అవనికే ఆధారం ఆమె. పాత్రలు మారినా, ప్రాంతాలు వేరైనా, ఆమెలేనిదే జీవితం లేదు. మనిషి మనుగడే లేదు. ఇదీ సృష్టిలో మహిళ స్థానం; సుస్థిర ప్రస్థానం, తన కడుపు కాలుతున్నా... కన్నబిడ్డ కడుపు నింపాలని చూస్తుంది అమ్మ. కుటుంబభారం మోయలేని భర్త ఇబ్బందులను చూసి తను కూడా పని చేస్తూ వేడినీళ్లకు చన్నీళ్లు తోడు అంటుంది భార్య. విధివశాత్తు అమ్మ ఖాయిలా పడినా; అమ్మకే అమ్మ అవుతుంది కూతురు. అవకాశం వస్తే పురుషులకు దీటుగా సరిహద్దుల్లోనూ రక్షణ నిలుస్తుంది ధీరవనిత. అందుకే అపురూపమైనదమ్మ ఆడజన్మ అంటారు.

కాలగమనంలో కన్నీళ్ళు ఎదురైనా కనురెప్పలచాటున దాచుకుంది. కుటుంబ ఉన్నతికి, సమాజప్రగతికి సాయం అందించింది. చైతన్య కెరటమై, కుటుంబముకుటమై, ఇంటికి దీపమై, ఆర్థికకాంతియై, ఆనందాలకు నిలయమై, ఎనలేని కృషిచేసి గెలుపుబాటలో పయనిస్తుంది. ఒకప్పుడు మహిళ అంటే వంటింటికే పరిమితం. కానీ నేడు మహిళ మారింది. అన్ని రంగాలలో రాణిస్తుంది. స్వేదం చిందిస్తోంది. అత్మవిశ్వాసమే ఆసరాగా, ఆకాశానికి నిచ్చెన లేని బాటగా, అవకాశాలే ఆలంబనగా, ప్రగతిపథంలో దశదిశలా దూసుకెళ్తున్నారు. ఎందరో మహిళామణులు మేం అబలలం కాదు సబలలం అంటూ ఉపాధిలో సగమై,

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug&Sept-2026)

కుటుంబపోషణలో భాగమై, మహిళా సాధికార స్వప్నమై మహిళలు వర్ధిల్లుతున్నారు. తన శ్వాసను వదురుకునైనా సరే, బిడ్డకు శ్వాస అందించాలని కోరుకునే ప్రాణి, ఈ భూమి మీద కేవలం స్త్రీ మాత్రమే.

సమస్యల సవాళ్లు విసిరినా, సమాజం ఎగతాళి చేసినా, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా, జీవితంలో ఎదురుదెబ్బలు తగిలినా, పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నా, ఒడిదుడుకులు తడబడేలా చేసినా మందలో ఒకరిగా కాకుండా వందలో ఒకరిలా పేరు తెచ్చుకున్నారు. సమసమాజ నిర్మాణంలో పునాదిగా సృష్టికే ప్రతిసృష్టిగా 'స్త్రీ'ని భావించాలి.

**"ఉపాధ్యాయాన్ దశాచార్య ఆచార్యానాం శతం పితా**

**సహస్రంతు పితౄన్ మాతా గౌరవేణాతిరిచ్యతే"**

అని మనుధర్మశాస్త్రంలో చెప్పబడింది. "పదిమంది ఉపాధ్యాయుల కంటే ఒక ఆచార్యుడు, వందమంది ఆచార్యుల కంటే తండ్రి, వెయ్యిమంది తండ్రుల కంటే తల్లిపూజనీయురాలని మనుధర్మశాస్త్రం స్పష్టం చేసింది. అందం, అభినయం అణకువ ఒకనాటి మహిళా నిర్వచనమైతే; పరిణతి, పరిపక్వత, పరాక్రమం నేటి మహిళ సొంతంగా భావించాలి.

**'వినా స్త్రీయా జననం నాస్తి, వినా స్త్రీయా గమనం నాస్తి**

**వినా స్త్రీయా జీవం నాస్తి, వినా స్త్రీయా సృష్టియేవ నాస్తి'**

స్త్రీ లేనిదే జననంలేదు, స్త్రీ లేనిదే గమనం, లేదు స్త్రీ లేనిదే జీవం, లేదు, స్త్రీ లేనిదే సృష్టి లేదు.

కార్యేషు దాసి- నైపుణ్యంలో ఉద్యోగిలా

కరణేషు మంత్రి -సరైన నిర్ణయాలు తీసుకోవడంలో మంత్రిలా

రూపేణ లక్ష్మి- అంత సౌందర్యంలో లక్ష్మీదేవిలా

భోజ్యేషు మాత -నలుగురిని పోషించడంలో తల్లిలా

క్షమయా ధరిత్రీ - లక్ష్యాన్ని సాధించడంలో సహనానికి మారుపేరైన భూదేవిలా మహిళ విధులు నిర్వర్తిస్తుంది.

కాలం మారుతున్న కొద్దీ బాధ్యతలను విస్తరించుకుంటూ పరిపూర్ణత సంతరించుకుంటుంది సమాజంలో ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలకి పరిష్కారం పురుషుడి కాఠిన్యంలో లేదు మహిళ లాలిత్యం లోనే ఉంది ఈ దేశంలో స్త్రీలకు యావత్ ప్రపంచం లోని జనులు రెండు చేతులెత్తి నమస్కరిస్తారు.స్త్రీ జాతి అంత గొప్పది కాబట్టి భారతదేశంలో ఉన్న స్త్రీల వైశిష్ట్యం అంత గొప్పది కాబట్టి ఇతిహాసాలు పురాణాలు కావ్యాలు పరిశీలిస్తే మహిళకు ఎంత ఉదాత్త గలవారో చరిత్రలతో తెలుస్తుంది.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug&Sept-2026)

**మహాభారతంలో- విశిష్ట కథ**

ఓ మహారాజు భక్తి శ్రద్ధలతో యజ్ఞ యాగాలు చేసేవాడు. అదంతా చూసి దేవేం ద్రుడిలో అభద్రత ఏర్పడింది. తన పదవికి ఎక్కడ ఎసరు పెడతాడో అన్న భయం మొద లైంది. ఆ క్రతువుకు విఘ్నాలు సృష్టించాలను కున్నాడు. రాజు వేటకెళ్లినప్పుడు, దారి తప్పించి ఓ సరస్సు వైపు తీసుకెళ్లాడు. అదో మాయాసరస్సు. అందులోని నీళ్లు తాగితే... పురుషులు స్త్రీలైపోతారు. దప్పిక తీర్చుకోగానే, రాజుగారు నవజవ్వనిగా మారిపోయారు. ఆ రూపాన్ని చూసి...ఓ మహర్షి పెళ్లి చేసు కున్నాడు. ఆ దంపతులకు సంతానమూ, కలిగింది. ఇదంతా దేవేంద్రుడి కుతంత్రమని,స్త్రీరూపంలోని రాజుకు తెలిసిపోయింది. 'పిచ్చుకలాంటి సామాన్యుడిని; నా పైన బ్రహ్మాస్త్రమా దేవా!' అంటూ నిలదీశాడు. దేవేంద్రుడు తప్పు తెలుసుకున్నాడు.'నిజమే, నిన్ను అపార్థంచేసుకున్నాను. మళ్లీ పురుషుడిగా మార్చేస్తాను...పూర్వరూపంలోకి వెళ్లి పోదువుగానీ' అంటూ వరమివ్వబోయాడు..రాజు తిరస్కరించాడు. 'స్వామీ! పురుషు డిగా ఉన్నంతకాలం నాలో ఏదో తెలియని వెలితి. జీవిత భాగస్వామినీ, పిల్లల్నీ, ప్రజల్నీ ఎవర్నీ బేషరతుగా ప్రేమించలేక పోయాను. నా కడుపు నిండాకే, మిగిలినవారి ఆకలి గుర్తుకొచ్చేది. ఆ అనురాగంలోని అసంపూర్ణత నాకే అర్థమైపోయేది. నగానట్రా పట్టువస్త్రాలూ సుగంధ లేపనాలూ ఎన్ని అలంకరించుకున్నా... ఎక్కడో అసంతృప్తి,అసలు సిసలు సౌందర్యం ఇది కాదేమో అన్న భావన, మీ పుణ్యాన, భార్యగా,తల్లిగా ఆ ప్రేమను ఇప్పుడు పంచుతున్నాను.సొంతం చేసుకోలేనేమో అనుకున్న సౌందర్యాన్ని ఇలా సొంతం చేసుకున్నాను.ఆ సంతృప్తిని మనసారా అనుభవించనివ్వండి. ఆడతనాన్ని మించిన అదృష్టం లేదని ఈ కొద్దికాలంలోనే నేను అర్థంచేసుకున్నా' అని వేడుకున్నాడు. సృష్టికర్త పరిపూర్ణ సృజన- మహిళ? ఆ పరిపూర్ణత్వమే ఆమె రూపంలో,ఆలోచనల్లో, నిర్ణయాల్లో ప్రతిబింబిస్తుంది.

**పోతాంబ - చానమ్మ**

ఒళ్లంతా గాయాలు, నెత్తురోడుతున్న శరీరం, ఎలాగోలా ప్రాణాన్ని దక్కించుకుని బతుకు సుమీ అనుకుంటూ ఇంటికి చేరాడా యువకుడు. తల్లి, భార్య ఇంట్లోనే ఉన్నారు. కానీ, ఏ ఒక్కరూ పలకరించలేదు. గాయానికి మందు రాయలేదు. కనీసం ఏమైందని అడగలేదు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న భర్తకు ఏమైందనే ఆందోళన కూడా భార్య ముఖంలో కనిపించలేదు. పైగా, నులకమంచం అడ్డం పెట్టి, పసుపు ముద్ద, సున్నిపిండి ఇచ్చి స్నానం చేసి రమ్మంది.ప్రాణాలకు భయపడి శత్రువుకు వెన్ను చూపి పారిపోయిన వచ్చిన నిను, చూసి మగతనం కలిగిన నాయకులు నవ్వుకుంటారు. నువ్వు ఆడదానితో సమానం. నీతో కలిపి ఇంట్లో

ముగ్గురం ఆడవాళ్లమయ్యాం. స్నానం చేసిరా అంది భార్య. ఒక్కసారి కళ్లు బైర్లుకమ్మాయి అతడికి. ఏం నూట్లాడాలో తెలియక ఎలాగోలా స్నానం చేసి వచ్చాడు. తల్లి వచ్చి విరిగిపోయిన పాలు ఇచ్చి తాగమంది. ఏంటమ్మా, ఇది? అన్నాడు. శత్రువుకు భయపడి నడుము విరిగిన వాడిలా వచ్చిన నిను చూసి తి మనింట్లో పశువులు కూడా నడుములు విరిగి పడిపోయాయి, దాంతో పాలు కూడా విరిగిపోయాయి అంటుంది.

విషయం అర్థమైంది ఈ యోధుడి కర్తవ్యం గోడపడింది. అంతే... కత్తిదూసి కదనరంగానికి కదిలాడు. చండ ప్రచండుడై మృత్యుదేవతే అన్నట్లు శత్రువుల్ని సంహరించాడు. రణరంగంలో వీరమరణం పొందాడు. ఖడ్గ తిక్కనగా చరిత్రలో నిలిచిపోయే కీర్తి అతడు సాధించేలా స్ఫూర్తి నింపిన ఆ సాధ్వీమణులు పోతాంబ (తల్లి), చానమ్మ (భార్య), ఆడది అంటే వంటింటి చాటు ప్రాణి, కాదు విశ్వమంతా నిండిన చైతన్యానికి ప్రతీకలు అనటానికి ఉదాహరణలుగా నిలిచారు ఈ స్త్రీమూర్తులు.

**హిడింబి :**

లక్క ఇల్లు కాలిపోతే అడవుల బాట పట్టారు పాండవులు.ఓ చెట్టు నీడలో నిద్రపోతున్నారు.తొలిచూపులో భీముడిని వలిచింది హిడింబి.అన్న హిడింబాసురుడిని చంపిన యోధుడైన భీముడిని ఒప్పించి మరీ వివాహం చేసుకుంది.బిడ్డ -పుట్టాక వెళ్ళిపోతాను. అందుకు ఒప్పుకుంటేనే పెళ్లాడతానన్నాడు భీముడు.ఒప్పుకుంది ఘటోత్కచుడు పుట్టాక ఆమెను "వదలి వెళ్లిపోయాడు భీముడు. చుటూ అడవి. భర్త తోడు లేదు. అప్పుడే. పుట్టిన పసికూన,నా అన్న వారెవ్వరూ ఆదుకోలేదు. అయినా, "ధైర్యం కోల్పోలేదు హిడింబి.ధైర్యం కూడదీసుకుంది. బిడ్డకు అన్నీ తానే" అయి పెంచింది. యంత్ర,తంత్ర.... మంత్రశక్తులన్నీ తానే నేర్పించింది. నీకు సాటిరాగల యోధుడు భూమ్మీద నేను తప్ప ఇంకెవ్వరూ లేరని శ్రీకృష్ణుడే స్వయంగా ఘటోత్కచుడిని మెచ్చుకునేటంత వీరుడిగా బిడ్డను తీర్చిదిద్దింది. ఘటోత్కచుడే ఆపదలో అడ్డుకోకపోతే భారతయుద్ధం మరో మలుపు. తిరిగి ఉండేది.అంతటి త్యాగమూర్తిగా,యోధాగ్రేసరుడిగా, బిడ్డను తీర్చిదిద్దిన శక్తిమూర్తి; ఆదర్శమాత హిడింబి.

**అరుంధతి:**

యువకుడైన ఓ ముని గుప్పెడు ఇసుక తీసుకుని దీన్ని అన్నంగా వండి నాకు భోజనం పెడతారా.. అంటూ కనిపించిన ప్రతి యువతిని అడుగుతున్నాడు. ఇసుకతో అన్నమా? అంటూ అందరూ విస్తుపోతున్నారే కానీ ఏ ఒక్కరూ ముందుకురావటం లేదు. ఇలా అందరినీ అడుగుతూ గ్రామాలన్నీ తిరుగుతున్నాడా ముని. ఓ రోజు ఓ కుగ్రామంలో ఊరవతల నివసించే ఓ యువతి తాను వండుతానంటూ ముందుకువచ్చింది. ఆమె ధైర్యానికి అందరూ ఆశ్చర్యపోయారు. తన దైవాన్ని స్మరించి, వండటం ప్రారంభించింది. ఆశ్చర్యం...! ఇసుక అన్నంగా మారింది. వడ్డన ప్రారంభించిందా యువతి. నన్ను పెళ్లి చేసుకుంటేనే భోజనం చేస్తానన్నాడా ముని

పెద్దల్ని అడగమంది యువతి. అలాగేనంటూ ఆమె పెద్దల్ని ఒప్పించి, యువతిని వివాహం చేసుకున్నాడా ముని. ఇసుకను అన్నంగా మార్చిన మహోన్నతమైన శక్తి కలిగిన ఆ యువతి మహాపతివ్రత అరుంధతి. ఆ ముని వశిష్ఠుడు. భర్తను తప్ప మరొక పురుషుడిని కన్నెత్తి కూడా చూడని పతివ్రత అరుంధతి, ఓసారి వశిష్ఠుడు బయటకు వెళ్తూ తన కమండలాన్ని అరుంధతికి ఇచ్చి తాను వచ్చే వరకూ కమండలాన్నే చూస్తుండమని చెప్పాడు. భర్త మాటను పాటిస్తుంది అరుంధతి. ఎంతకాలమైనా భర్త తిరిగిరాడు. అరుంధతి చూపు మరల్చలేదు. ఇది గమనించిన దేవతలు అరుంధతి వద్దకు వచ్చి చూపు తిప్పమని నచ్చజెపుతారు. దేవతలు చెప్పినా సరే... భర్త మాట జవదాటనంది. అరుంధతి, దేవతలు మెచ్చుకున్నారు. ఇంతలో వశిష్ఠుడు వచ్చి భార్యను --పిలవటంతో అటువైపునకు తిరిగింది అరుంధతి, భర్త తప్ప మరొక పురుషుడిని కనీసం కంటితో కూడా చూడలేదు అరుంధతి, ఇంతటి అన్యోన్యత కలిగిఉండాలనే ఆశయంతోనే వివాహసమయంలో నవ దంపతులకు అరుంధతీ నక్షత్రాన్ని చూపిస్తారు.

**సీతమ్మ**

అశ్వమేధ యాగం చేద్దామని శ్రీరామ చంద్రమూర్తి సంకల్పించాడు. కానీ,చాకలి నింద కారణంగా సీతమ్మను మున్యాశ్రమాలకు తానే పంపించాడు. ఇప్పుడేమో యాగం చెయ్యాలి. భార్య లేకుండా భర్తకు యాగం చేసే అధికారం లేదని శాస్త్రాలు స్పష్టంగా చెబుతున్నాయి. ఇప్పుడెలా? రాముడంతటి వాడే సందిగ్ధంలో పడ్డాడు. చివరకు బంగారు సీతను పక్కను పెట్టుకుని యజ్ఞాన్ని ప్రారంభించాడు.యజ్ఞయాగాది క్రతువుల్లో కూడా మహిళకే ముఖ్యస్థానం ఇచ్చాయి. ఆచార సంప్రదాయాలు, వేదాలు కూడా; పురుషుడు ఏ యాగం చెయ్యాలన్నా అతనికి ధర్మపత్ని తప్పకుండా ఉండాలి. యజ్ఞ ప్రారంభంలో ముందుగా భార్య అగ్నిని వెలిగిస్తుంది. ఆ తర్వాతే హోమం కొనసాగుతుంది. 'పతుర్నో యజ్ఞ న సంయోగే - యజ్ఞం చేసే యోగ్యతను కలిగించేది పత్ని అని పాణిని మహర్షి చెప్పాడు. అయజ్ఞో వా ఏష యో అపత్నీకః - అపత్నీకుడు అంటే భార్యలేనివాడు అని అర్థం. భార్య లేకుండా అగ్నిని వెలిగించే అధికారం భర్తకు లేదని, కనీసం యజ్ఞం చేద్దామనే సంకల్పం చేసే అధికారం కూడా లేదని వేదాలు చెప్పాయి.

సతీ అనసూయ, సావిత్రి,గాంధారి ద్రౌపది ఇలా ఎందరో స్త్రీ మూర్తులు వారి ఉదాత్త చరిత్రలతో అవనికే ఆదర్శమూర్తులయ్యారు. పరిపూర్ణత కు శ్రీకారంగా,స్త్రీ కారం చరిత్రలో నిలిచిపోయారు. మహిళల ధార్మిక విలువలే వారి ఔన్నత్యానికి నిదర్శనంగా దర్శనమిస్తున్నాయి.

" యత్ర నార్యస్తు పూజ్యతే రమంతే తత్ర దేవతా: "

ఎక్కడ స్త్రీలు పూజలందుకుంటారో అక్కడ దేవతలు ఉంటారంటూ దేవతల కన్నా స్త్రీలకే గౌరవం ఇవ్వడం నిదర్శనం.అందుకే పరిపూర్ణతకు సాకారం స్త్రీకారమే.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug&Sept-2026)

**ఉపయుక్త గ్రంథ సూచి**

ఆంధ్రమహాభారతం – మానవ స్వభావ చిత్రణ - అప్పజోడు వెంకటసుబ్బయ్య.

కవిత్రయ విరచిత శ్రీమదాంధ్ర మహాభారతము - తిరుమల తిరుపతి దేవస్థానములు (TTD) ప్రచురణ.

తిక్కన కావ్య శిల్పం - కేతవరపు రామకోటి శాస్త్రి

నన్నయ భట్టారకుడు - పుదుప్పాకం సుబ్రమణ్యం అయ్యర్

నన్నయ భారతి - దివాకర్ల వేంకటావధాని

భారత ధ్వని దర్శనం - శలాక రాఘునాథ శర్మ

వ్యాస భారతం - నన్నయ పరిష్కారం - జొన్నల గడ్డ మృత్యుంజయ రావు.